క్లుప్తంగా

ఏఎస్‌రావు టాలెంట్ టెస్ట్‌లో 'జయ' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

కోదాడ : డాక్టర్ ఏఎస్‌రావు టాలెంట్ సెర్చ్ పరీక్షలో కోదాడకు చెందిన జయ పాఠశాల విద్యార్థులు రెండవ లెవల్‌లో అఖిల భారత స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు గతంలో నిర్వహించిన పరీక్షలో రెండవ లెవల్‌కు ఎంపిక అయ్యారని తెలిపారు. జనవరి 28న నిర్వహించిన రెండవ లెవల్ అఖిల భారత స్థాయి పరీక్షలో సీహెచ్.అక్షయ్ 14వ ర్యాంకు, పి.అక్షర మైత్రేయి 31వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. బుధవారం పాఠశాలలో పాఠశాల నిర్వాహకులు జయ వేణుగోపాల్, హెచ్‌ఎం.వేణు, ఉపాధ్యాయులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ పాలకమండలి రద్దు

నేరేడుచర్ల : నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలిని రద్దు చేస్తూ వ్యవసాయ శాఖ రాష్ట్ర సెక్రటరీ రఘునందన్‌రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత మార్చి నెలలో ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ పాలక మండలి ఈనెల 14వ తేదీతో ముగిసింది. నూతన పాలక మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కోదాడ మున్సిపల్ కమిషనర్‌గా రమాదేవి


బాధ్యతలు స్వీకరిస్తున్న అంబటి రమాదేవి

కోదాడ : కోదాడ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా అంబటి రమాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ వెంకటేశ్వరనాయక్ బదిలీ కావడంతో ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న రమాదేవి కోదాడకు బదిలీపై వచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, పారా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బదిలీ

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు బుధవారం మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వనపర్తి జిల్లా అమరచింతల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎండి ఖాజాను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.కిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కోదాడ రూరల్ సీఐగా రజితరెడ్డి బాధ్యతల స్వీకరణ


సీఐ రజితరెడ్డి

కోదాడరూరల్ : కోదాడ రూరల్ సీఐగా రజితరెడ్డి బుధవారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన రామకృష్ణారెడ్డి మునగాల సర్కిల్‌కు బదిలీపై వెళ్లారు. కాగా, రజితరెడ్డి గతంలో కోదాడ పట్టణ సీఐగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ సర్కిల్ పరిధిలోని మండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పనిచేస్తానని తెలిపారు.

అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు

మోతె : అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎస్‌టీ ప్రకాష్‌రావు హెచ్చరించారు. మండలంలోని మామిళ్లగూడెం గ్రామ పరిధిలో గల క్వారీ వద్ద నుంచి బుధవారం ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వెంచర్ల నిర్మాణానికి అక్రమంగా మట్టి తరలిస్తుండగా గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసీబీలు, కంప్రెషర్ ట్రాక్టర్లను మరో భారీ యంత్రాన్ని సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. వాహనాల యజమానులకు జరిమానా వేశారు.

భయం వీడితే విజయం సాధ్యం

నడిగూడెం : భయం వీడితే విజయం సాధ్యమవుతుందని విజయీభవ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, మానసిక వికాస నిపుణుడు చారుగండ్ల రాజశేఖర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో పబ్లిక్ పరీక్షలు– మంచి ఫలితాల సాధన అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి, కోదాడ ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వసంత, ఎస్ఎస్.మూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేదబావులు కనుమరుగు


మునగాలలోని గ్రామపంచాయతీ ఆవరణలో చెత్తచెదారంతో నిండిపోయిన తాగునీటి బావి


మాధవరంలో నిరుపయోగంగా ఉన్న చేదబావి

- పూర్వం ఇంటికో చేదబావి
- పంచాయతీల ఆధ్వర్యంలోనూ ఉమ్మడి తాగునీటి బావుల ఏర్పాటు
- కాలక్రమేణా ఇళ్లలో పూడ్చివేత, వీధుల్లోవి చెత్తాచెదారంతో దర్శనం
- పునరుద్ధరిస్తే తాగునీటి సమస్య పరిష్కారమయ్యే అవకాశం

మునగాల : గ్రామాల్లో చేదబావులు కనుమరుగవుతున్నాయి. గ్రామాల్లో పూర్వం ఇంటికో చేదబావి ఉండేది. అంతేకాకుండా వీధుల్లో ఉండే తాగునీటి బావుల ద్వారా ప్రజలు నీటిని తెచ్చుకునేవారు. కాలక్రమేణా చేదబావులు, వీధుల్లో ఉన్న మంచినీటి బావులు కనుమరుగయ్యాయి. ఇళ్లల్లోని చేదబావులను పూడ్చివేస్తున్నారు. వీధుల్లో ఉన్న బావులు నీరు లేకుండా ఎండిపోవడంతో పరిసర ప్రాంతాల వారు చెత్తాచెదారం పోసేందుకు వాడుతున్నారు.

పది బావులు తవ్వించి.. నీరందించి

కాగా, మునగాల మండల కేంద్రంలో ఆనాటి గ్రామ సర్పంచ్ స్వర్గీయ నల్లపాట వెంకట్రామనర్సయ్య గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పలు వార్డుల్లో ప్రజలకు అందుబాటులో తాగునీరు అందించాలనే లక్ష్యంతో పది బావులను తవ్వించి నీటి సమస్యను పరిష్కరించారు. కాలక్రమేణా బోర్లు రావడంతో ఇళ్లల్లో బోర్లు వేసుకొని మోటారు ఏర్పాటు చేసుకొని నీటిని పొందుతున్నారు. దీంతో చేదబావులు కనుమరుగు అయ్యాయి. కొంతకాలం పోతే ప్రస్తుత తరానికి చేదబావుల గురించి కథలుగా చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అనడంలో ఆశ్చర్యం లేదు. అయితే ఆయా గ్రామాలలో ప్రస్తుతం వేళ్లమీద లెక్కించే చేదబావులు మాత్రమే ఉన్నాయి. అయితే పూర్వం ప్రతి గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉమ్మడి చేదబావులను తవ్వించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం బోర్ల ద్వారా మోటార్లతో ఇంటింటికి నల్లాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో చేదబావులు ఉపయోగం లేకుండా పోయాయి. గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఉన్న మంచినీటి బావులను పునరుద్ధరిస్తే తాగునీటి సమస్య కొంతమేర పరిష్కారం అయ్యే అవకాశం ఉంది.

తాగునీటి బావిని పునరుద్ధరించాలి



నా చిన్నతనంలో మా హరిజన కాలనీలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న మంచినీటి బావిలో చేదబకెట్ ద్వారా నీటిని తెచ్చుకునేవాళ్లం. ప్రస్తుతం ఆ బావిని వినియోగించకపోవడంతో పరిసర ప్రాంతాల వారు చెత్తాచెదారంతో పూడ్చివేశారు. ఇదే బావిని పునరుద్ధరించి అందుబాటులోకి తేవాలి.

– లంజేపల్లి నర్సయ్య, హరిజన కాలనీ, మునగాల

18 నుంచి మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు


కబడ్డీ పోటీల కరపత్రం ఆవిష్కరిస్తున్న మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రావు, తదితరులు

గరిడేపల్లి : శ్రీ అరవింద ధ్యాన మందిరం 52వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని గడ్డిపల్లిలో ఈ నెల 18 నుంచి 22 వరకు నిర్వహించబోయే ఆల్ ఇండియా మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలని గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు కోరారు. బుధవారం గడ్డిపల్లిలో పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పోటీల నిర్వాహణకు సహకరిస్తున్న తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రాంచదర్‌గౌడ్, నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రామినేని భూలోకర్‌రావు మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీమన్నారు. తదనంతరం క్రీడా ప్రాంగణం ఏర్పాట్లు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ బచ్చు ఉపేందర్, మేకల వెంకటేశ్వర్లు, బచ్చు రమేష్, దిలీప్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత


మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న జేపీఆర్ ఫౌండేషన్ సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన మిడిసనమెట్ల కృష్ణయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం మృతుని కుటుంబానికి జేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గండ్ర సైదిరెడ్డి, బాల్లు వెంకటేశ్వర్లు, చందా సైదిరెడ్డి, సుందరి శ్రీనివాస్, అనంత చంద్రయ్య, సద్దల ఆదిరెడ్డి, ఏసిరెడ్డి నాగిరెడ్డి, ఫకీర్, జానీ, సోమిరెడ్డి, స్మార్ట్, రామకృష్ణ, అశోక్, కార్తీక్, నేలపట్ల పిచ్చయ్య, మెట్ల శివ, రఫీ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలు తొలగిస్తే ఊరుకోం


పులిచింతల ప్రాజెక్టు కాలనీలో గుడిసెవాసులతో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పేరుతో పేదల గుడిసెలు తొలగిస్తే ఊరుకునేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్టు కాలనీ శివారులో నిర్మిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థలాన్ని, గుడిసెలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీ వారు ప్రస్తుతం గ్రామ ప్రజలు నివసిస్తున్న వారి గుడిసెలను తొలగించాలని చూస్తున్నారని ఆరోపించారు. పేదలు నిర్మించుకున్న గుడిసెలను ఖాళీ చేయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకోబోమని వారికి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పుష్పానంద్, నర్సింహారావు, సతీష్ రెడ్డి, నాగార్జున, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టుపై ఖండన

హుజూర్‌నగర్ : బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన హుజూర్‌నగర్ పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. చేవెళ్ల నియోజక వర్గం శంకర్‌పల్లి మండలంలోని జన్వాడలో దళితులపై అధిపత్య వర్గాలు నిన్న రాత్రి రాళ్లు, ఇనుపరాడ్లతో దాడి చేయడాన్ని ఖండిస్తూ ప్రవీణ్ కుమార్ జన్వాడకు వెళ్లగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్‌పర్సన్‌కు సన్మానం


సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపల్ నూతన చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్ పర్సన్ అలక సరితలను జెడ్పీటీసీ రాపోలు నర్సయ్యతో పాటు వాసవీ క్లబ్ సభ్యులు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా పెరక సంఘం, మున్సిపల్ సిబ్బంది సన్మానించారు. వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, సభ్యులు నటరాజ్, పుల్లయ్య, గోపాలకృష్ణ, సత్యనారాయణ, గుంటూరు శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, పెరక సంఘం నాయకులు భద్రయ్య, జనార్దన్, కోటేశ్వర్‌రావు ఉన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి


కోదాడరూరల్ : సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ మల్లెల రాణి


మునగాల : జగన్నాథపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ బిందు

మునగాల : మండలంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపీపీ ఎలక బిందు అన్నారు. బుధవారం మునగాల మండలంలోని జగన్నాథపురం, గణపవరం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధుల నుంచి మంజూరైన రూ.8 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు నలమాద మల్సూర్, అమరబోయిన మట్టయ్యయాదవ్, కేతిరెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, సూరేపల్లి రమేష్, నారాయణరెడ్డి, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఈదులవాగుతండాలో..

మండలంలోని ఈదులవాగుతండాలో ఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులు రూ.పది లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బోడ సైదమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నలబోలు సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బోడ జాను, చందులాల్, బాలకోటి, హుస్సేన్, సుధాకర్, ఇంద్రారెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని రెడ్లకుంటలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో గ్రామాల అభివృద్ధికి పనిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో కనగాల నాగేశ్వరరావు, కార్యదర్శి నాగలక్ష్మి, రోశయ్య, ప్రసాద్, శివ, సత్యనారాయణ, గురుస్వామి, కరీముల్లా ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

అనంతగిరి : రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు, వెంకట్రాంపురంలో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతగిరి బీసీ కాలనీలో ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.25 లక్షలతో డ్రైయినేజీ, సీసీరోడ్డు పనులు, హరిహర అయ్యప్ప దేవాలయం వద్ద రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులు, వెంకట్రాంపురంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, రూ.5 లక్షలతో డ్రైయినేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొండపల్లి వాసు, బాణోతు బాబునాయక్, వేనేపల్లి వెంకటేశ్వరరావు, కత్రం బాపుజి రెడ్డి, దేగ కొండయ్య, పల్లె చుక్కయ్య, వేదాంతరావు, దామోదర్, చల్లా కొటయ్య, బద్దం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి


కోదాడఅర్బన్ : మాట్లాడుతున్న కోటేశ్వరరావు

కోదాడఅర్బన్ : ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడలోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, టీఆర్ఎస్‌యూ జిల్లా కార్యదర్శి షేక్ నయీం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, దేవరం వెంకటరెడ్డి, లతీఫ్, లక్ష్మయ్య, వీరాంజనేయులు, సత్యనారాయణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ ఆరోపించారు. 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం హుజూర్‌నగర్‌లో బంద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, కుక్కడం శ్రీనివాస్, బంటు సురేష్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలని ప్రచారం

చిలుకూరు : కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఈ నెల 16వ తేదీన చేపట్టనున్న గ్రామీణ భారత్ బంద్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం చిలుకూరు మండలంలోని కొండాపురం, మాదవగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, నాయకులు వీరస్వామి, మైబెల్లి, వెంకటేశ్వర్లు, లింగయ్య, కిరణ్, వీరమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్ కరపత్రాల పంపిణీ

హుజూర్‌నగర్ : దేశవ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్, బంద్ సమ్మె కరపత్రాలను హుజూర్‌నగర్‌లో నిర్మాణ రంగా కార్మికులు పనిచేసే ప్రదేశాలలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక (సీఐటీయూ అనుబంధ) సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య, నాయకులు ముస్తఫా, వేణు, వెంకన్న, సభ్యులు రాజు, నాగేశ్వరరావు, ఉపేందర్, వెంకన్న, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రాల అందజేత

వాణిజ్య, వ్యాపార సంస్థలు, బ్యాంకింగ్ రంగం, పాఠశాలలు 16న భారత్ బందుకు మద్దతు తెలపాలని అఖిలపక్ష నాయకులు కోరారు. బుధవారం పట్టణంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు, పాఠశాలల యాజమాన్యాలను కలిసి బంద్‌కు సహకరించాలని వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కె.శ్రీనివాస్, కె.సూర్యనారాయణ, డి.బ్రహ్మం, జి.వెంకటేశ్వర్లు, జె.శ్రీనివాస్, బి.గురువయ్య, ఆర్.మురళి, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు వట్టెపు సైదులు కోరారు. బుధవారం చింతలపాలెం మండలం దొండపాడులో సిమెంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం దొండపాడు కార్యదర్శి సైదులుకు సమ్మె నోటీసు అందజేశారు. నాయకులు సీతారామరెడ్డి, వెంకయ్య, శౌరి, కాశయ్య, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

గరిడేపల్లి : ఈ నెల 16న కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఎస్ భవన్‌లో అఖిలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, పాకాల రమేష్, సందీప్, పంగ సైదులు, తిరపయ్య, శివకుమార్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ విఫలం

మోతె : రైతులు, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఏఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ ఆరోపించారు. బుధవారం మోతె మండల పరిధిలో రావిపహడ్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కోట మధుసుదన్‌రెడ్డి, ఎర్రబోయిన లింగయ్య, ముత్తయ్య, వీరాచారి, శ్రీనివాసరెడ్డి, ఉప్పలయ్య, యల్లయ్య, అబ్బసాలి, వెంకన్న పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

కోదాడరూరల్ : ఈ నెల 16న నిర్వహించనున్న భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణ పరిధిలోని కొమరబండలో భారత్ బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మద్దెల వెంకన్న, ప్రతాప్, అనంతరామయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సూరిబాబు, రాంబాబు, కన్నయ్య ఉన్నారు.

పుల్వామా అమరులకు ఘన నివాళి


మునగాలలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న జనవేదిక సభ్యులు

మునగాల : పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు బుధవారం రాత్రి మునగాలలో జనవేదిక ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ముందుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జనవేదిక సభ్యులు మీసేవ శర్మ, సీతారామ్, చింతకాల ఎల్లయ్య, సిరికొండ అజయ్, పాలబిందెల నవీన్, కిరణ్, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఎం పాఠశాలలో..


కోదాడఅర్బన్ : అమరువీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న ఎస్‌ఆర్‌ఎం విద్యార్థులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని ఎస్‌ఆర్‌ఎం పాఠశాలలో పుల్వామా అమరవీరులకు విద్యార్థులు కొవ్వొత్తులతో బుధవారం నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీఓలు బాధ్యతల స్వీకరణ


నేరేడుచర్ల : బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి


చిలుకూరు: బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ గిరిబాబు


మేళ్లచెరువు : బాధ్యతలు స్వీకరిస్తున్న ఖాజా అజహర్ అలీ

నేరేడుచర్ల : నేరేడుచర్ల ఎంపీడీఓగా సోమ సుందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శంకరయ్య యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో నల్లగొండ జిల్లా కనగల్ మండలం నుంచి సోమసుందర్‌రెడ్డి బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్యం, తాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

చిలుకూరు ఎంపీడీఓగా గిరిబాబు

చిలుకూరు : మండల పరిషత్ నూతన ఎంపీడీఓగా కందాల గిరిబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చిలుకూరు ఎంపీడీఓగా పనిచేసిన ఈదయ్య భద్రాద్రి కొత్తగూడెంకు బదిలీ కావడంతో ఆ స్థానంలో నల్గొండ జిల్లా డిండి మండలం ఎంపీడీఓ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నూతన ఎంపీడీఓకు గ్రామ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

మేళ్లచెరువు ఎంపీడీఓగా ఖాజా అజహర్ అలీ

మేళ్లచెరువు : మేళ్లచెరువు ఎంపీడీఓగా ఖాజా అజహర్ అలీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన ఇసాక్ హుస్సేన్ బదిలీపై వెళ్లడంతో నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండల ఎంపీడీఓగా పనిచేసిన ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.


మునగాల : బాధ్యతలు చేపడుతున్న రమేష్ దీన్‌దయాళ్

మునగాల ఎంపీడీఓగా రమేష్ దీన్‌దయాళ్

మునగాల : మునగాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం కె.రమేష్ దీన్‌దయాళ్ బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నుంచి ఆయన బదిలీపై మునగాలకు వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన బి.వెంకటేశ్వర్లు బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు.

నర్సరీలను సమర్థవంతంగా నిర్వహించాలి

చిలుకూరు : గ్రామాల్లో నర్సరీలను పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్‌సింగ్ సూచించారు. బుధవారం చిలుకూరు మండలంలోని ఆచార్యులగూడెంలోని నర్సరీ, గ్రామ పంచాయతీలోని రికార్డులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామంలో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

కోదాడఅర్బన్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకరపల్లి మండలం జవ్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి.యేషయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బాప్టిస్ట్ చర్చిలో యేషయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు రమేష్, ప్రభుదాస్, పాల్‌చారి, వినోద్, హరి, గోన్స్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని మోటివేషనల్ స్పీకర్ అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఎండీఆర్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు మార్కుల సాధన ఎలా అనే విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దయాగుణం కలిగి ఉండాలి

హుజూర్‌నగర్ : పొరుగువారి పట్ల ప్రేమ, సహనం, దయాగుణం కలిగి ఉండాలని సెయింట్ జోసెఫ్ చర్చి విచారణ గురువులు ఫాదర్ మారయ్య అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని చర్చిలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి ప్రారంభమైన ఉపవాస దీక్షలు 40 రోజులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సిస్టర్స్ అన్నామేరీ, పుష్ప, జానకి, బాల సుందరి, ఆరోగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటాం


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్

కోదాడఅర్బన్ : జర్నలిస్టుల సంక్షేమానికి కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అన్నివేళలా అండగా ఉంటుందని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని షాదీఖానాలో నిర్వహించిన ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ నియోజకవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్‌లో సభ్యత్వం ఉన్న జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ నాయకులు తంగెళ్లపల్లి లక్ష్మణ్, చెరుకుపల్లి శ్రీకాంత్, కోదాడ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పిడమర్తి గాంధీ, పూర్ణచందర్ రావు, గంధం వెంకటనారాయణ, చంద్రశేఖర్, సురేష్, శ్రీహరి, మహమ్మద్, వాసు, దినేష్, సునీల్, నజీర్, హరీష్, అశోక్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.